# పిల్లల కొరకు బైబిలు

## బహుమతులు



# రూతు: ఒక ప్రేమ కథ


**వ్రాసిన వారు**: Edward Hughes  **అనువాదము చేసినవారు**: Paul Prabhakar P.

**వివరించిన వారు**: Janie Forest  **దత్తత చేసుకున్న వారు**: Lyn Doerksen


**కథ** 16 **నుండ** 60


**www.M1914.org**

***Bible for Children,*** *PO Box 3, Winnipeg, MB R3C 2G1 Canada*



**అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.**


**తెలుగు** Telugu

ఒకవేళ నీవు నీ పూర్వికులను వారివారి పూర్వికులను నీకంటే ఎంతో ముందుగాపుట్టిన వారిని కలిసి వారి పూర్వోపరాలను తెలిసికోగలిగితే ఎంతో ఆశ్చర్యంగా ఉంటుంది.



1

పరిశుద్ధగ్రంథములో యేసుక్రీస్తు ప్రభువువారి వంశావళిని మనము పరిశీలించినట్లయితే ఆయన ఒకప్పుడు విగ్రహములను ఆరాధించే మోయాబు స్త్రీ రూతు వంశములో పుట్టినట్లుగా మనము తెలిసికొనగలుగుతాము.



2


రూతు కథ ఇశ్రాయేలీయులకు న్యాయాధిపతియైన
సమ్సోను తరువాత మొదలవుతుంది.
ఇశ్రాయేలీయులు దేవునియందు నమ్మికయుంచక
అవిధేయత చూపినందుచేత దేశంలో గొప్ప కరవు
సంభవించినది. అది ఎంత భయంకరమైన కరవు
అంటే పంటలు పండక ఆహారము లేక మనుష్యులతో
పాటు జంతువులు కూడా చనిపోయాయి.
3


ఆ కరవు కాలములో ఎలీమెలెకు అను ఒక మనుష్యుడు తన కుటుంబముతో
సహా మోయాబు దేశానికి వెళ్ళాడు. ఆ దేశప్రజలు విగ్రహములను
ఆరాధించేవారు.
4


కాని
ఎలీమెలెకు,
అతని ఇద్దరు
కుమారులు
మహ్లోను,
CHILION
ELIMELECH
MAHLON
కిల్యోనులు అక్కడ మరణించారు.
5


అతని
భార్య నయోమి,
మరియు అతని కుమారుల
భార్యలు మోయాబీయులైన
రూతు,
CHILION
ELIMELECH
MAHLON
ఓర్పాలు భర్తలను కోల్పోయారు.
6


దేవుడు తన ప్రజలను మరల దర్శించి వారికి ఆహారమును అనుగ్రహించాడని
నయోమి విని తన సొంత దేశమునకు వెళ్లుటకు నిశ్చయించుకొంది. మరి
తన ఇద్దరు కోడళ్ల పరిస్థితి ఏంటి? మరలా వారిని
పెళ్లి చేసుకోమని నయోమి వారికి
సలహా యిచ్చింది.
7


ఓర్పా తన యింటికి తిరిగివెళ్ళిపోయింది, కాని రూతు తన అత్తతోనే
ఉండుటకు నిర్ణయించుకొన్నది. ఆమె తన అత్తతో–నేను నీతోనేఉంటాను,
నిన్ను ఎన్నడూ విడిచిపెట్టను అని అనింది.
8

బేత్లెహేముకు తిరిగివచ్చిన నయోమిని చూచి ఆఊరివారందరూ సంతోషించారు. నయోమి వారితో-నన్ను నయోమి  అని పిలువవద్దు, సర్వశక్తుడు నాకు చాలా దుఃఖము కలుగజేశాడు గనుక నన్ను మారా (చేదు) అని పిలవండి అని అంది. ఇప్పుడు ఆమె ఒట్టి చేతులతో తిరిగి వచ్చింది.



9

రూతు విగ్రహారాధన చేసే మోయాబు మనుష్యుల మధ్య ఉండినను, ఇప్పుడు ఆమె నిజదేవునిని ఆరాధించుటకు ఇశ్రాయేలు దేశానికి వచ్చింది. రూతు కష్టపడి పనిచేసి తన అత్తను బాగా చూసుకొనేది. ఆమె కోతకోయువారివెనుక ఉండి పొలములో పరిగెను ఏరుకొనేది.



10



రూతు తన అత్తకు చేసినదంతయు బోయజు విని ఆమెకొరకు పిడికెళ్ళు పడవేసి ఆమె ఏరుకొనునట్లు విడిచిపెట్టమని తన పనివారికి ఆజ్ఞాపించాడు. కష్టపడి పనిచేస్తున్న రూతును బోయజు అభినందించాడు.

11



బోయజు తనకు చేసిన ఉపకారమును రూతు తన అత్తతో చెప్పినప్పుడు ఆమె దేవుని స్తుతించి "అతడు మనకు సమీప బంధువుడు" అని చెప్పింది.

12



కొంతకాలము గడిచిన తరువాత బోయజు రూతును వివాహం చేసుకొని నయోమి భూమినికొని తన అత్తకు సహాయపడాలని అనుకొన్నాడు.

13



కాని బోయజు కంటే మరియొక సమీప బంధువుడున్నాడు. అతడు నయోమి భూమిని కావాలనుకొన్నాడు కాని రూతును వివాహం చేసుకోవడం అతనికి ఇష్టం లేదు.

14

ఆ దినములలో ఒప్పందమును ఖరారు చేసికొనుటకు చేతులతో కరచాలనం చేసేవారుకాదు. ప్రజలందరి యెదుట బోయజు తన చెప్పును తీసి ఆ మనుష్యునికి (నయోమికి సమీప బంధువు) ఇచ్చాడు.



15

అలాగు చేసి బోయజు రూతును వివాహము చేసుకొన్నాడు. ఇప్పుడు రూతు ఆమెఅత్త నయోమి బోయజు కుటుంబ సభ్యులయ్యారు.



16



రూతు బోయజులకు ఒక కుమారుడు పుట్టగా వారు అతనికి ఓబేదు అను పేరు పెట్టారు. ఇశ్రాయేలు గొప్పరాజైన దావీదు ఈ ఓబేదుకు మనవడు.

17

ఇంకా ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే ఈ ఓబేదు ప్రభువైన యేసుక్రీస్తుకు పితరుడు. రాజులకు రాజు మరియు లోకరక్షకుడైన యేసుక్రీస్తు ప్రభువు దావీదు వంశములోనే జన్మించాడు.




18

రూతు: ఒక ప్రేమ కథ

ఈ కథను మనము బైబిలులో

రూతు

అధ్యాయములలో చూడగలము

"నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును"
కీర్తనలు 119:130

దేవునికి తెలుసు మనము చెడుపనులు చేససిమున్నాము అని,
ఆయన వాటిని పాపము అని పిలుస్తాడు. పాపము వలన వచ్చు జీతము మరణము.

దేవుడు మనలను బహుగాప్రేమించి మనపాపములకు బదులుగా తన కుమారుడైన యేసును సిలువపై మరణించుట కొరకును మరియు మన పాపముల కొరకు శిక్షను భరించుటకును పంపబడెను. యేసే సజీవుడై పరలోకమునకు తిరిగి వెళ్ళెను. ఇప్పుడు మన పాపమును దేవుడు క్షమించును.

నీపాపములనుంచి వెనుతిరగాలి అనుకుంటె, దేవునితో ఈలాగ్గున చెప్పుము: ప్రియమైన దేవా, యేసు నా కొరకు మరణించి తిరిగి సజీవుడైనావని నేను నమ్ముచున్నాను. దయచేసి నాజీవితములోనికి రమ్ము మరియు నాపాపములను క్షమించుము ఆ విదముగా నేను కొత్త జీవితమును పొందెదను. మరియు సదాకాలము నీతో ఉండెదను నేనీ బిడ్డగా జీవించుటకు సహాయము దయచేయుము దేవా. ఆమెన్. యోహాను 3:16

ప్రతీ రోజు బైబిల్ చదివి దేవునితో మాట్లాడుము!